అనిశెట్టి దుప్పలపల్లి గోదాములో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద నల్లగొండ కలెక్టర్ హరిచందన, ఎస్పీ చందనాదీప్తి, పరిశీలకులు, అధికారులు, పార్టీల ప్రతినిధులు

ఈవీఎంలకు పటిష్ట బందోబస్తు

- నల్లగొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరిచందన, ఎస్పీ చందనాదీప్తి
- అధికారులు, పార్టీల ప్రతినిధులతో కలిసి స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన

నల్లగొండ, మే 14 : పార్లమెంట్ ఎన్నికల ఈవీఎంలను నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి గోదాములో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లలో పటిష్ట బందోబస్తు మధ్య భద్రపరిచినట్లు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ దాసరి హరిచందన, ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. సదరు గోదామును మంగళవారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, నల్లగొండ అసెంబ్లీ సెంగ్మెంట్లకు సంబంధించిన ఈవీఎంలను దుప్పలపల్లి గోదాములో నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో భద్రపరిచినట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా సాధారణ పరిశీలకులు మనోజ్‌కుమార్, మాణిక్‌రావు, సూర్యవంశీ, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎంపీ అభ్యర్థుల సమక్షంలో భద్రపరిచి సీల్ వేయడం జరిగిందన్నారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములతో పాటు దుప్పలపల్లి గోదాం మొత్తం సీఆర్పీఎఫ్, పోలీస్ భద్రతలో ఉన్నదని చెప్పారు. వారి వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి డి.రాజ్యలక్ష్మి, పరిశ్రమల శాఖ జిల్లా జనరల్ మేనేజర్ కోటేశ్వర్‌రావు, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సంగీతలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ భూమన్న, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల ఆర్డీఓలు, అదనపు ఎస్పీ రాములు, డీఎస్పీ శివరామిరెడ్డి, జిల్లా అధికారులు, ఎలక్షన్ విభాగం సూపరింటెండెంట్ విజయ్, చంద్రవదన, తాసీల్దార్లు, నాయకులు శంకర్‌నాయక్ (కాంగ్రెస్), పంకజ్ యాదవ్ (బీఆర్ఎస్), నూకల నరసింహారెడ్డి (బీజేపీ), ఎంపీ అభ్యర్థులు గోలి సైదులు, చొల్లేటి ప్రభాకర్, సిరిశాల సీనయ్య, స్వతంత్ర అభ్యర్థుల తరపున వారి ప్రతినిధులు యాదగిరి, నరసింహ ఉన్నారు.

6 గ్యారెంటీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్

- సర్పంచ్‌ల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు రమేశ్‌గౌడ్

ఆత్మకూరు(ఎం) పారుపల్లిలో మాట్లాడుతున్న సర్పంచ్‌ల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు రమేశ్‌గౌడ్

ఆత్మకూరు(ఎం), మే 14 : 6 గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 150 రోజుల పాలన పూర్తయినప్పటికీ పూర్తిగా అమలు చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని సర్పంచ్‌ల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు లగ్గాని రమేశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని పారుపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. రూ.4 వేల పింఛన్, మహిళలకు రూ.2,500, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, క్వింటా ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే రానున్న రోజుల్లో ప్రజలు కాంగ్రెస్‌ను తరిమికొడతారని పేర్కొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపొందడం ఖాయమన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు లగ్గాని రంగయ్య గౌడ్, నాయకులు రాంరెడ్డి, కృష్ణమూర్తి, అంజయ్య, నర్సయ్య, కుమార్, వీరసోమయ్య పాల్గొన్నారు.

నిస్వార్థంగా పని చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొల్లపల్లి రాంరెడ్డి

రాజాపేటలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాంరెడ్డి

రాజాపేట, మే 14 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు కోసం నిస్వార్థంగా, సైనికుల్లా పని చేసిన కార్యకర్తలకు ఆ పార్టీ మండలాధ్యక్షుడు గొల్లపల్లి రాంరెడ్డి, బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్‌గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాయ మాటలు చెప్పిన కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయినట్లు ప్రజలు గుర్తించారని పేర్కొన్నారు. కారే గెలువాలి, కేసీఆరే రావాలని పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరించినట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు గుంటి మధుసూదన్‌రెడ్డి, నాగిర్తి జనార్దన్‌రెడ్డి, రామిడి మహిపాల్‌రెడ్డి, యమ్మ భాస్కర్, బాలరాజు పాల్గొన్నారు.

స్నేహితుల కుటుంబాలకు చేయూత

రాజాపేట, మే 14 : మండలంలోని రేణికుంటలో రాజాపేట జడ్పీ హైస్కూల్ 1995-96 బ్యాచ్ విద్యార్థి తంబునూరి లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బ్యాచ్ విద్యార్థులు రూ.45 వేలు పోగు చేసి సోమవారం మృతుడి కూతురు పేరున బ్యాంక్‌లో డిపాజిట్ చేసి సంబంధిత పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

రేణికుంటలో మిత్రుడి కుటుంబానికి రూ. 45 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

చౌటుప్పల్ రూరల్, మే14 : మండలంలోని నేలపట్ల గ్రామానికి చెందిన గోశిక స్వప్న భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దాంతో ఆమె ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నది. విషయం తెలుసుకున్న ఆమె బాల్య స్నేహితులు(1998-99 బ్యాచ్ పదవ తరగతి పూర్వవిద్యార్థులు) మంగళవారం గ్రామానికి వెళ్లి స్వప్నను పరామర్శించారు. రూ.31,500 ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాదగోని జోతిబసు, కె. సత్యం, పి. దశరథ, కె. నరేందర్, డి. యాదిరెడ్డి, జి. జగదీశ్ పాల్గొన్నారు.

స్వప్నకు ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహుడికి నిత్యారాధనలు

యాదగిరిగుట్ట, మే 14 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో స్వామి, అమ్మవార్లకు నిత్యారాధనలు శాస్త్రోక్తంగా జరిగాయి. మంగళవారం తెల్లవారు జామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో నారసింహులు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయ మొదటి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అనంతరం స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా ముస్తాబు చేసి గజవాహనంపై వేంచేపు చేసి వెలుపలి ప్రాకార మండపంలో ఊరేగించారు. స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. సాయంత్రం స్వామివారికి తిరువీధి, దర్బార్ సేవలు నిర్వహించారు. రాత్రి తిరువారాధన చేపట్టి స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి సహస్రనామార్చన జరిపించారు. రాత్రి ప్రధానాలయ ముఖ మండపంలో ప్రతిష్ఠామూర్తులకు తిరువారాధన, సహస్రనామార్చన నిర్వహించారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు జరిగాయి. ఆంజనేయ స్వామికి ఆకుపూజ నిర్వహించారు. తమలపాకులతో అర్చన చేపట్టారు. స్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు. 10 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ.31,29,917 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహుడి నిత్యకల్యాణం జరిపిస్తున్న అర్చకులు

చిన్నగూడెం-మోదుగుకుంట దారి వెంట విరబూసిన సిరికంచె పూలు

ఎర్ర పూల దారి..

ఆత్మకూర్(ఎం)మండలంలోని చిన్నగూడెం నుంచి మోదుగుకుంటకు వెళ్లే దారికి ఇరువైపులా హరితహారంలో భాగంగా నాటిన సిరికంచె మొక్కలు వేపుగా పెరిగాయి. నేడు ఎర్రని పూలు పూసి దారి వెంటే వెళ్లే ప్రయాణికులకు కనువిందు చేస్తున్నాయి.

-ఆత్మకూరు(ఎం), మే 14

ఉపాధ్యాయులపై లాఠీచార్జి బాధాకరం

- యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దామోదర్

భువనగిరి అర్బన్, మే 13 : ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యునరేషన్ చెల్లించాలని అడిగినందుకు వారిపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని యూటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని, ఉపాధ్యాయులపై లాఠీచార్జి చేయించిన నారాయణఖేడ్ ఆర్డీఒ, పోలీసులపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మిరియాల దామోదర్, మెతుకు సైదులు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఒకే రకమైన రెమ్యునరేషన్ ఇవ్వాలని, పీఓలు, ఏపీఓలకు రోజుకు రూ.600, ఓపీఓలకు రూ.400 ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 11న జీఓ విడుదల చేసిందని పేర్కొన్నారు. ఆ ఉత్తర్వుల ప్రకారమే మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో విధులు నిర్వహించిన పీఓలు, ఏపీఓలకు రూ.3,150లు చెల్లించగా, నారాయణఖేడ్‌లో రూ.2,400 మాత్రమే ఇచ్చారని, ఒకే పార్లమెంట్ నియోజకవర్గంలో రెమ్యునరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మిరెడ్డితోపాటు ఇతర ఉపాధ్యాయులపై ఆర్డీఓ ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేయడం బాధాకరమని తెలిపారు. ఆర్డీఓ, పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మిషన్ భగీరథ పైపు పగిలి నీరు వృథా..

రాజాపేట, మే 14 : మండలంలోని బేగంపేట వాగులో బ్రిడ్జి నిర్మాణ పనులు చేస్తున్న క్రమంలో మిషన్ భగీరథ పైపు పగిలి నీరు వృథాగా పోతుంది. దాంతో రాజాపేట, రేణికుంట, కొన్‌రెడ్డిచెర్వు, పాముకుంట, సింగారం, జాల గ్రామాలకు నీటి సరాఫరా నిలిచిపోయింది. త్వరితగతిన పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బేగంపేట వాగులో మిషన్ భగీరథ పైపులైన్ పగిలి వృథాగా పోతున్న నీళ్లు

'మార్మిక నది' ప్రజా చైతన్య కవితా ప్రవాహం

పద్మశ్రీ కొలకలూరి ఇనాక్

చిక్కడపల్లి, మే14: కళారత్న డాక్టర్ బిక్కి కృష్ణ రాసిన 'మార్మికనది' కావ్యం ఒక ప్రజా చైతన్య ప్రవాహమని, దానికి కేంద్ర సాహిత్య అకాడమీ వచ్చి తీరాలని పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ పేర్కొన్నారు. విశాల సాహితీ, భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో చిక్కడపల్లి కళాభారతిలో ప్రముఖ కవి బిక్కి కృష్ణ రచించిన 'మార్మిక నది' కావ్యం పై మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ బిక్కి కృష్ణ కవిత్వం, పరిశోధనలు, సాహిత్య సేవలు అనితరసాధ్యమని కొనియాడారు. ఎమ్మెల్సీ, ప్రసిద్ధ కవి గోరటి వెంకన్న మాట్లడుతూ, బిక్కి కృష్ణ గొప్ప కవిత్వం, విమర్శలు రాశారన్నారు. సమావేశంలో ప్రసిద్ధ కవి డాక్టార్ నాళేశ్వరం శంకరం, ప్రముఖ కవి విద్యాధర్, రోహిణీ వంజారి తదితరులు పాల్గొన్నారు.

సీబీఎస్ఈ పది ఫలితాల్లో డా.కేకేఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థుల హవా

జూబ్లీహిల్స్, మే 14: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సోమవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాలలో డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. జయంత్ నాగ్ గట్టు 500 మార్కులకు గాను 489, అర్జున్ జాగర్లమూడి, వై.చరిష్మాలు 487 మార్కులు సాధించినట్లు పాఠశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. 480 మార్కుల పైబడి 16 మంది విద్యార్థులు, 475 మార్కులు పైబడి 33 మంది, 470 మార్కులు పైబడి 61 మంది, 460 మార్కులు పైబడి 113 మంది, 450 మార్కులు పైబడి 205 మంది విద్యార్థులు గౌరవప్రదమైన మార్కులు సాధించగా, స్కూల్ సగటు యావరేజ్ 76.7 శాతంగా నమోదయ్యిందని వెల్లడించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, సిబ్బందికి స్కూల్ యాజమాన్యం అభినందనలు తెలిపింది.

తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సభ్యులుగా ఐఐసీటీ సైంటిస్టులు

సిటీబ్యూరో, మే 14(నమస్తే తెలంగాణ): తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌కు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీకి చెందిన పలువురు పరిశోధకులు సభ్యులుగా ఎన్నికయ్యారు.

చీఫ్ సైంటిస్ట్‌గా వ్యవహరిస్తున్న డా.టి.వెంకటేశ్వర్ రావు, డా.సూర్యప్రకాష్ సింగ్, డా.ఎస్.రామ్మోహన్, డా.ప్రత్యాయ్ బాసక్, డా.నివేదిత సాహూ, డా.ఎం.మధుమాల, డా.జి.జితేందర్ రెడ్డి, డా.అందుగులపాటి సాయి ఎఫ్‌టీఏఎస్‌కు సభ్యులుగా వ్యవహంచనున్నారు.

క్యామ మల్లేశ్ గెలుపు ఖాయం

- అహర్నిశలు పనిచేసిన బీఆర్ఎస్ కేడర్‌కు కృతజ్ఞతలు : చింతల

యాదాద్రి భువనగిరి, మే 14 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు ఖాయమైందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఓటర్లు పెద్ద ఎత్తున తరలొచ్చిన బీఆర్ఎస్‌కు మొగ్గు చూపారని చెప్పారు. బీఆర్ఎస్‌కు ఓటేసిన ఓటరు మహాశయులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాత్రి, పగలు అనే తేడా లేకుండా అహర్నిశలు పనిచేసిన ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్తకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఐదు నెలలకే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ప్రజలు విసుగుచెందారని, ఆ పార్టీని ప్రజలు నమ్మడం లేదని అన్నారు. ఓటర్లు పెద్ద ఎత్తున హస్తం పార్టీకి వ్యతిరేకంగా ఓట్లేశారని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా ఆవిర్భవిస్తుందని, మొత్తం 10 నుంచి 12 ఎంపీ సీట్లు గెలుస్తుందని చెప్పారు.

ఓటింగ్ శాతం పెరుగడం హర్షణీయం

- ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ కేశవులు

భువనగిరి కలెక్టరేట్, మే 14 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలో 64.93 శాతం ఓటింగ్ నమోదు కావడంపై సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ వికాస్‌రాజ్, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. ఓటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు రాష్ట్ర డీజీపీ రవిగుప్తా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీల కృషి అభినందనీయమని తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా భువనగిరి నియోజకవర్గంలో 76.47 శాతం ఓటింగ్ నమోదైనట్లు పేర్కొన్నారు. ఖమ్మంలో 75.19 శాతం, జహీరాబాద్‌లో 74.54, మెదక్ 74.38, నల్లగొండ 73.78, ఆదిలాబాద్ 72.96, కరీంనగర్ 72.33, మహబూబ్‌నగర్ 71.54, నిజామాబాద్ 71.50, మహబూబాబాద్ 70.68, నాగర్‌కర్నూల్ 68.86, వరంగల్ 68.29, పెద్దపల్లి 67.88, చేవెళ 55.45, మల్కాజిగిరి 50.12, సికింద్రాబాద్ 48.11, హైదరాబాద్ 46.08 శాతం ఓటింగ్ నమోదైనట్లు వివరించారు. ఎన్నికల కమిషన్, కలెక్టర్లు, ఎస్పీలు, సమాచార హక్కు, పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ, స్వచ్ఛంద సంస్థలు ఓటింగ్ శాతం పెరిగేందుకు కృషి చేసినట్లు తెలిపారు. సమాచార పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గంలోని నార్కట్‌పల్లి, చౌటుప్పల్, రామన్నపేట, చండూరు మండలాల్లో ఓటరు చైతన్య అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించి ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేసినట్లు తెలిపారు. అలాగే హైదరాబాద్, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల తోపాటు ఇతర జిల్లాల్లో ఓటరు చైతన్య సదస్సులు, ర్యాలీలు, చర్చా వేదికలు, ప్రతిజ్ఞలు చేయించినట్లు పేర్కొన్నారు. రానున్న కాలంలో రాష్ట్రంలో జరిగే ఏ ఎన్నికలోనైనా ఓటర్లు ఓటుకు విలువ ఇచ్చి పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయాలని సూచించారు. ఎలాంటి హింసాత్మక సంఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికలు నిర్వహించిన రాష్ట్ర ప్ర ధాన ఎన్నికల కమిషనర్ వికాస్‌రాజ్, చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, డీజీపీ రవిగుప్తా, కలెక్టర్లు, ఎస్పీలు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

భువనగిరిలో క్యామ మల్లేశ్‌దే గెలుపు

ఆలేరు రూరల్ : భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు పరిదె సంతోష్ ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని రాఘవాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కేసీఆర్ బస్సు యాత్రతో ప్రజల్లో బీఆర్ఎస్‌కు ఆదరణ పెరిగిందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓట్లు వేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కరికె మల్లేశ్, గుర్రాల రమేశ్, బండ జహంగీర్, వెంటిక మధు పాల్గొన్నారు.

నేటి నుంచి విద్యుత్ సరఫరాలో అంతరాయం

వలిగొండ, మే14 : నేటి నుంచి నాలుగు రోజులపాటు మండలంలో విద్యుత్ ప్రసారంలో అంతరాయం కలుగనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ మశ్చేందర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలిగొండ సబ్‌స్టేషన్ పరిధిలోని వ్యవసాయ ఫీడర్ లైన్ల కింద చెట్లను తొలగించనున్న నేపథ్యంలో ఉదయం 7 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజలు సహకరించాల్సిందిగా కోరారు.

అలరించిన వీధి భాగవతం

జాంబవంతుడు, బృహన్నల వేషధారణలో కళాకారులు

రాజాపేట, మే 14 : మండలంలోని పారుపల్లిలో ఎస్సీ కులస్తుల ఆధ్వర్యంలో సోమవారం చిందు, యక్షగాన కళాకారులు నిర్వహించిన కంశవర్ధన వీధి భాగవతం ప్రేక్షకులను అలంరించింది. ఈ సందర్భంగా జాంబవంతుడు, బృహణ్నల వేషధారణల్లో కళాకారులు ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కళాకారులు పిలుట్ల మహేశ్వరి, కనకయ్య, భుజంగం, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ట్రావెల్స్ ఢీకొని వ్యక్తి మృతి

చౌటుప్పల్ రూరల్, మే14 : మండలంలోని తూఫ్రాన్‌పేట గ్రామ పరిధిలో జాతీయ రహదారి 65పై మంగళవారం నడుచుకుంటూ వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తిని ప్రైవేట్ ట్రావెల్స్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీస్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి తెలిపారు.

కనుముక్కులలో లారీల కొరత తీరుస్తాం

- పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపీకృష్ణ

భూదాన్‌పోచంపల్లి, మే 14 : జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపీకృష్ణ అన్నారు. మంగళవారం నమస్తే తెలంగాణ దిన పత్రికలో 'లారీల కొరత-తడుస్తున్న ధాన్యం' శీర్షికన ప్రచురితమైన వార్తకు ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనుముక్కుల గ్రామ పరిధిలో లారీల కొరత తీరుస్తామని, కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందిపడుతున్నందున కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో మిల్ పాయింట్ల వద్ద స్థలాభావం ఉన్నప్పటికీ దాన్ని అధిగమించేందుకు సమీప జిల్లాలైన నల్లగొండ, రంగారెడ్డికి ధాన్యం తరలింపు జరుగుతుందని తెలిపారు. లారీల కృత్రిమ కొరత ఏమీ లేదని, ఎన్నికల దృష్ట్యా కేంద్రాలు, మిల్లుల వద్ద తగినంత మంది హమాలీలు లేక లారీల రాక ఆలస్యమవుతుందని చెప్పారు. నేటి నుంచి రవాణా సజావుగా సాగుతుందన్నారు. అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల వద్ద తగిన్ని టార్పాలిన్లు ఏర్పాటు చేసుకోవాలని రైతాంగానికి సూచించారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

జైకేసారంలో ధాన్యం కొనుగోళ్లను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

చౌటుప్పల్‌రూరల్, మే14 : చౌటుప్పల్ మండలంలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జహంగీర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని జైకేసారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. గన్నీ బస్తాలు సరఫరా చేయకపోవడం, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కేంద్రాల్లో ధాన్యం కాంటాలు నిలిచిపోయాయన్నారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయకపోతే జాతీయ రహదారిని దిగ్బంధనం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సీజన్ నుంచే రైతులకు క్వింటా ధాన్యానికి రూ. 500 బోనస్ చెల్లించాలని కోరారు. ఆయన వెంట జిల్లా కమిటీ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, నాయకులు రాగీరు కృష్ణయ్య, పల్లే మధు, కృష్ణ, బోదాసు వెంకటేశం, చీరిక అలివేలు, పొట్ట శ్రీనివాస్, దొడ్డి లింగస్వామి పాల్గొన్నారు.

సీబీఎస్ఈ 10, 12 తరగతుల ఫలితాల్లో నేషనల్ టాపర్‌గా 'నారాయణ' జైత్రయాత్ర

- 10లో 500 మార్కులకు గానూ 498 మార్కులతో ఆలిండియాలో అత్యుత్తమ మార్కులు
- 12లో 500 మార్కులకు గానూ 493, 492 మార్కులతో సత్తా చాటిన విద్యార్థులు

జూబ్లీహిల్స్, మే 14: సీబీఎస్ఈ 2024 ఫలితాలలో మరోమారు నారాయణ జైత్రయాత్ర కొనసాగింది. అత్యుత్తమ మార్కులతో అగ్రస్థానం కైవసం చేసుకుంది. పది ఫలితాలలో అగస్త్య రేమాని 500 మార్కులకు గాను 498 మార్కులతో సంచలనం సృష్టించాడు. 12లో ఖ్యాతి శర్మ 500 మార్కులకు గాను 493 మార్కులు సాధించగా, శ్యామ్ శ్రేయాస్ జోసఫ్, సానా తబుస్సుం 492 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. పదో తరగతిలో తొమ్మిది మంది విద్యార్థులు 495కు పైగా మార్కులు, 49 మంది 490కి పైగా, 156 మంది 485కు పైగా మార్కులు సాధించారు. 12లో మొత్తం 667 మంది 90 శాతం పైగా మార్కులను, 1909 మంది 80 శాతం పైన మార్కులు సాధించారు. పదో తరగతిలో 2012 మంది విద్యార్థులు 90 శాతం పైగా, 4,219 మంది విద్యార్థులు 80 శాతానికి పైగా సాధించారని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర, పి.శరణి తెలిపారు. ఈ ఫలితాలన్నీ నారాయణ ఐదేండ్ల ఇంట